

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





గురువారం, ఏప్రిల్ 2, 2026 పేజీలు:8


## ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత ఉండకూడదు

### గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**అలంపూర్ ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎలాంటి ఇసుక కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అలంపూర్ తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, లబ్ధిదారులు అధిక ధరలకు ప్రైవేట్ వ్యక్తుల నుంచి ఇసుక కొనుగోలు చేయకుండా ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అధికారులను ఆదేశించారు. జనాభా గణన (సెన్సస్) కార్యక్రమాలు ఇప్పటికే జిల్లాలో ప్రారంభమయ్యాయని, సంబంధిత

## జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### – దళిత సంఘాల నాయకులతో కలెక్టర్ సమావేశం



## ఫ్లైఓవర్ పనుల నేపథ్యంలో ట్రాఫిక్ భద్రతపై దృష్టి

### – డైవర్షన్‌లపై స్పష్టమైన సూచనలు జారీ చేసిన ఎస్పీ

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 1 ( ప్రజా జ్యోతి బ్యూరో ):** జాతీయ రహదారి--44పై రాజాపూర్ మండలం రాజాపూర్ టౌన్ సెంటర్ సమీపంలో నిర్మించనున్న ఫ్లైఓవర్ పనుల నేపథ్యంలో రోడ్డు డైవర్షన్‌ల ఏర్పాటుపై జిల్లా ఎస్పీ డి.జానకి పలు భద్రతా సూచనలు జారీ చేశారు. ఫ్లైఓవర్ నిర్మాణ పనుల కారణంగా వాహన రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో డైవర్షన్‌లను ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్ సంస్థ ప్రతినిధులకు సూచించారు. డైవర్షన్ ప్రాంతాల్లో ప్రయాణికుల భద్రతకు



## ఉమ్మడి కుటుంబ వ్యవస్థ నాశనం కావడం వల్లే సమాజంలో అనర్థాలు

### మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్ ఏప్రిల్ ఒకటి ప్రజాజ్యోతి
కొల్లాపూర్ నియోజక వర్గం గ్రామాలలో ప్రజలు ఆలోచనలు చేయండి ఆత్మ కథ పుస్తకం పై ఇతరుల కొరకు ఇక్కడ ఉన్న మట్టిని ఇటుక కూడా లేదు మళ్ళీ ఇప్పుడు ఫిజికల్ సైన్స్ మోడల్ అయినతర్వాతనే, పోయేటప్పుడు వెంట ఏమీ రాదని తెలిసినా సెంటు భూమి కోసం అన్నదమ్ములు చంపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,
ఒకప్పుడు ఇంట్లో పెద్ద దిక్కు ఉండేవారని కష్టమొస్తే పంచుకోవడానికి మనుషులు ఉండేవారన్నారు.
నేడు ఏకాకి జీవితాల



# ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత ఉండకూడదు





అధికారులు నిబంధనల ప్రకారం ముందుకు సాగాలని పేర్కొన్నారు.అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో రికార్డు గది సహా పలు విభాగాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా అలంపూర్ మున్సిపల్ కార్మికులు తమ పెండింగ్ జీతాల సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.అనంతరం అలంపూర్‌లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను సందర్శించి,లబ్ధిదారులతో మాట్లాడారు.తరువాత కలెక్టర్ అలంపూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.వార్డుల్లో తిరిగి రోగులు,వారి సహాయకులతో మాట్లాడారు.ఫార్మసీ, ఎక్స్‌రే,డయాలసిస్ యూనిట్ తదితర విభాగాలను పరిశీలించి,హాజరు రిజిస్టర్‌తో పాటు పలు రికార్డులను తనిఖీ చేశారు.ఓపి సంఖ్య పెంచే దిశగా



చర్యలు తీసుకోవాలని, సబ్‌సెంటర్ల నుంచి రిఫర్ చేసే రోగులను ప్రభుత్వ ఆసుపత్రులకే పంపించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,అవసరం లేని ఫర్నిచర్‌ను తొలగించాలని సూచించారు.ఆలయాల సందర్శన అనంతరం కలెక్టర్ అలంపూర్ ఆలయాలను సందర్శించారు.ఆలయ అధికారుల స్వాగతం మధ్య బాల బ్రహ్మేశ్వర స్వామి,జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రసాదాలు అందజేసి శేషవస్త్రంతో సత్కరించారు.ఆలయాల విశిష్టతను అధికారుల నుంచి తెలుసుకున్న కలెక్టర్,ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా విస్తృతంగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు.ఈ పర్యటనలో మండల ప్రత్యేక అధికారి విమల,తహసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో పద్మావతి,మున్సిపల్ కమిషనర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 1 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : బాబు జగ్జీవన్‌రామ్, డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణపై దళిత సంఘాలు, వివిధ కుల సంఘాల నాయకులతో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహానుభావుల జయంతి వేడుకలను ఘనంగా, గౌరవప్రదంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమాలను సమగ్రంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు నాయకుల నుండి సూచనలు, సలహాలను కోరారు.

ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్‌రామ్ జయంతి, ఏప్రిల్ 14న డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి నిర్వహించనున్న నేపథ్యంలో, వివిధ సంఘాల నాయకులను ఆహ్వానించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. జిల్లా స్థాయిలో 'ఉత్సవ కమిటీ' ఏర్పాటు చేయాలని కొంతమంది నాయకులు సూచించగా, ఈ అంశంపై ఇతర జిల్లాల కలెక్టర్లతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు పలు సూచనలు చేశారు. ఆర్టీసీ బస్టాండ్ జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని ఎండ, వానల నుండి రక్షించేందుకు గొడుగు ఆకారపు షెడ్ నిర్మించాలని, పూలమాలలు వేయడానికి సౌకర్యవంతమైన మెట్లు ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో కొన్ని సందర్భాల్లో అధికారులు జయంతి వేడుకలకు హాజరుకాలేదని ప్రస్తావిస్తూ, అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొనేలా సర్క్యులర్ జారీ చేయాలని అభ్యర్థించారు. అదనంగా సామాజిక ఐక్యత కోసం ఒక గ్రామం లేదా కాలనీలో 'సహపంక్తి భోజనం' నిర్వహించాలని ప్రతిపాదించారు.

ఈ సూచనలపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, అన్నింటినీ పరిశీలించి తగిన నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. జయంతి వేడుకలను విజయవంతం చేయడంలో దళిత, కుల సంఘాల నాయకులు పూర్తి సహకారం అందించాలని కోరారు.

జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి సునీత మాట్లాడుతూ, జయంతి వేడుకలను ప్రోటోకాల్ ప్రకారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మేయర్, కార్పొరేటర్లు మరియు వివిధ సంఘాల నాయకులను ఆహ్వానిస్తామని చెప్పారు. విగ్రహాలకు పూలమాలలర్పణ అనంతరం అంబేద్కర్ కళాభవన్‌లో సమావేశం నిర్వహించనున్నట్లు వివరించారు.

ఇరు జయంతి వేడుకల కోసం ప్రభుత్వం నుంచి రూ.1 లక్ష చొప్పున నిధులు కేటాయించినట్లు తెలిపారు. విగ్రహాల వద్ద శుభ్రత, అలంకరణ, మరమ్మతు పనులను మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి సునీత, దళిత సంఘాలు, కుల సంఘాల నాయకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఫ్లైఓవర్ పనుల నేపథ్యంలో ట్రాఫిక్ భద్రతపై దృష్టి

ప్రాధాన్యత ఇస్తూ హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు, సిగ్నల్ లైట్లు, బ్యారికేడ్లు తదితర సూచికలను స్పష్టంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రయాణికులు, వాహనదారులు ప్రమాదాలకు గురికాకుండా డైవర్షన్ మార్గాలను సురక్షితంగా, సౌకర్యవంతంగా రూపొందించాలని, అలాగే ఫ్లైఓవర్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎస్పీ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున గౌడ్, రాజాపూర్ ఎస్ఐ రాజశేఖర్‌తో పాటు కాంట్రాక్టర్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉమ్మడి కుటుంబ వ్యవస్థ నాశనం కావడం వల్లే

# సమాజంలో అనర్థాలు

వల్ల చిన్న సమస్య ఎదురైనా తట్టుకోలేక మాట్లాడేవారు లేక ఆత్మహత్యల వైపు మళ్లుతున్నారన్నారు.

అప్పుల బాధ, చిన్నపాటి మనస్పర్థలు ప్రాణాలు తీసుకునేంత పెద్దవి కావని, అందరూ కలిసి ఉంటే ఏ సమస్యనైనా పరిష్కరించుకోవచ్చని గ్రామస్తులకు హితోపదేశం చేశారు. పేదలు అప్పు తెచ్చి ఆడంబరంగా ఇద్దరమ్మా ఇండ్లు కట్టుకొని ఇబ్బందులు పడవద్దు అని మియాపూర్ గ్రామ ప్రజలకు మంత్రి విజ్ఞప్తి. గ్రామాలలో పేద ప్రజలు ఇబ్బందులు పడకూడదు అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమల రేవంత్ రెడ్డి పేద ప్రజలను ఉద్దేశించి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుందని మంత్రి ప్రజలకు గుర్తు చేశారు, అప్పులు చేసి ఇల్లు కడితే అగచాట్లు తప్పవని హితవు పలికారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వము ప్రజా పాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకంలో పేద ప్రజలకు సరైన లబ్ధిదారులను గుర్తించి ఇండ్లను ప్రభుత్వం అందిస్తుందని మంత్రి ప్రజలకు వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో మీరు ఎవరికి కమిషన్లు ఇవ్వకూడదని అదేవిధంగా మిమ్ములను ఎవరన్నా ఇందిరమ్మ ఇండ్ల విషయంలో మీ గ్రామ లీడర్లు డబ్బులు అడిగినచో నాకు తెలపగలరని ప్రజలకు వివరించారు. ఎందుకంటే స్వచ్ఛందంగా ప్రజా సంక్షేమ పథకంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం భారతదేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దే విధముగా ముఖ్యమంత్రి అనుమల రేవంత్ రెడ్డి లక్షమని ప్రజలకు వివరించారు.

## నేడు కున్సి గ్రామంలో కర్రెమ్మ దేవి నూతన మందిర విగ్రహ ప్రతిష్ట

కృష్ణ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ /1/2026/



కృష్ణ మండలం పరిధిలోని కున్సి గ్రామంలో శ్రీ కర్రెమ్మ దేవాలయంలో నూతన మందిరం నిర్మాణం పూర్తి కావడంతో, అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం భక్తి భావంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరూ కలిసికట్టుగా పాల్గొని, అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపుగా గ్రామ వీధులలో తీసుకెళ్లారు.భజనలతో, మంగళ వాయిద్యాలతో, హారతులతో భక్తులు అమ్మవారిని ఘనంగా ఆహ్వానించారు. గ్రామ మంతా పండుగ వాతావరణంలో మునిగిపోయి, రంగు రంగుల అలంకరణలతో దేవాలయం కళకళలాడింది. మహిళలు, యువకులు, వృద్ధులు అన్నివర్గాల వారు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించి, వేద మంత్రోచ్చారణల మధ్య కర్రెమ్మ దేవి నూతన విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ కార్యక్రమం గ్రామస్థుల ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.



# నాణ్యత లోపంతో సీసీ రోడ్ల నిర్మాణం

## అభివృద్ధి పేరుతో ప్రజా ధనం వృధా,పాలకుల నిర్లక్ష్యమే ప్రధాన కారణం





మల్దకల్ ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి):మల్దకల్ మండలంలోని ఉలిగేపల్లి గ్రామంలో పాలకుల నిర్లక్ష్యంతో గ్రామంలో నిర్మించిన సిసి రోడ్ల నాణ్యత తీవ్రంగా లోపించిందని నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ నాయకులు ఆరోపించారు.అభివృద్ధి పేరుతో ప్రజాధనాన్ని పాలకులు వృధా చేస్తున్నారని గత రెండు రోజుల క్రితం గ్రామంలో నాణ్యత లేని సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారని మండిపడ్డారు.నాసిరకం మెటీరియల్ తో రోడ్లు వేసిన రెండు రోజులకే కంకర తేలిపోవడం,పగుళ్లు వచ్చి నాణ్యత లోపించిందన్నారు.దీంతో గ్రామంలో ఎలాంటి నాణ్యత లేకుండా హడావుడిగా రోడ్ల నిర్మాణం పనులు ముగించడం వారి పాలనకు ఇదే నిదర్శనం అని తెలిపారు.నాసిరకం రోడ్లు వేయడం ద్వారా గ్రామంలో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని వెంటనే ఈ విషయంపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని సమితి నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ నాయకులు లక్ష్మన్న,భూపతి నాయుడు, ఆశన్న,తిమ్మప్ప,తదితరులు పాల్గొన్నారు.

# ఆరు కిలోమీటర్ల దూరం నుంచి వెళ్లి రేషన్ బియ్యం కొరకు ఇబ్బంది పడుతున్న వృద్ధులు

**కొల్లాపూర్ ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మండల కేంద్రంలో యన్మాన్ బెట్ల తాండ గ్రామపంచాయతీ లో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో తండ తండాలు తిరుగుతూ సమస్యలపై వెలికితీస్తూ తండాల సమస్యలు గాలికి వదిలేసిన ప్రభుత్వం యన్మాన్ బెట్ల తండాలో గిరిజన సంఘం నాయకులు, గిరిజనులకు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ.తండాలో బసౌకర్యము లేక వయసు పడిన వృద్ధులు మండలానికి వెళ్లాలన్నా ఆరోగ్యపరంగా చూయించుకోవడానికి వెళ్ళాలన్నా ఆర్టీసీ బసౌకర్యాలు లేవని గిరిజనులు అనేక ఇబ్బందులు గురవుతున్నారు,తండాలో రేషన్ బియ్యం తీసుకోవాలన్న తండాలో యువకులు పని చేసుకోవడానికి పని లేక వలస వెళ్లి జీవనం కొనసాగిస్తూ వారి యొక్క తల్లిదండ్రులు వృద్ధులు చేతగానితనంలో తండాలలో ఇండ్లు దగ్గర ఉండి జీవనం గడుపుతున్నారు.రేషన్ కార్డు బియ్యం తీసుకోవాలంటే యన్మన్ బెట్ల గ్రామపంచాయతీ ఆరు కిలోమీటర్ల దూరంలో నడిచి వెళ్లాల్సి వస్తుందని ఆ గ్రామ వృద్ధులు ఆవేదన చెందుతున్నారు. ఉపాధి పని లేక ఇంటి దగ్గరనే కాలయాపన చేస్తున్నామని గిరిజనులు ఆవేదనకు గురయ్యారు, గ్రామంలో డ్రైనేజ్ కాలువలు కూడా అవసరమని స్నానాలు చేయాలంటే మురికి నీళ్లు రోడ్డు పైకి వస్తున్నాయని దాన్నుంచి దోమలు విపరీతంగా పెరిగి విష జ్వరాలు కూడా వస్తున్నాయని ఆ గ్రామ వృద్ధులు ఆవేదన చెంచుతున్నారు, మిషన్ భగీరథ వాటర్ ఒకవేళ రాకపోతే ఆల్టర్నేట్ బోరింగ్ లు కూడా లేవని



గిరిజనులు ఆవేదన గురి కావడం జరిగింది.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తండాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేయాలని
తెలంగాణ గిరిజన సంఘం జిల్లా సహకార దర్శిఎం తిరుపతి నాయక్ ఆర్ శ్రను నాయక్.ఈ సందర్భంగా గిరిజన సంఘం నూతన కమిటీ వేయడం జరిగింది, గ్రామ అధ్యక్షులుగా గోపాల్ నాయక్ శంకర్ నాయక్ ప్రధాన కార్యదర్శిగా నరసింహ సహ కార్యదర్శిగా రమేష్ నాయక్ 8 మంది కమిటీ సభ్యుల ఎన్నుకోవడం జరిగింది.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గడిచిన 100 సంవత్సరాలుగా పోరాడుతున్న పార్టీ సిపిఐ

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్.....



**కొల్లాపూర్ ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నేడు కొల్లాపూర్ నియోజకవర్గ కేంద్రంలో ఇంటింటికి సిపిఐ గడపగడపకు సిపిఐ కార్యక్రమాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 10 11 వార్డుల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 100 సంవత్సరాలలో ఓట్లు సీట్లు ముఖ్యమని కాకుండా కేవలం పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాడిన పార్టీ పోరాడుతున్న పార్టీ ఒక్క సిపిఐ మాత్రమే అని ఆయన వివరించారు నిత్యం ప్రజల మధ్య విభజన రేఖలు గీసి కులం మతం ప్రాంతం పేద ధనిక పదవిలో ఉన్నవాడు లేనివాడు అని మనుషుల మధ్య అంతరాలను సృష్టించే పార్టీల మాయమాటల్లో ప్రజానీకం పడొద్దని ఆయన ప్రజానీకానికి పిలుపునిచ్చారు గ్రామాల్లో పట్టణాల్లో బస్తీల్లో దశాబ్దాలుగా పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు ప్రజలు స్వార్థం రాజకీయ నాయకుల మాయమాటల్లో పడొద్దని ప్రజలు ఎప్పటికప్పుడు తమ సమస్యల పట్ల ప్రభుత్వాలను పాలకులను అధికారులను ప్రశ్నించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు అధికారాన్ని ప్రశ్నించే హక్కు రాజ్యాంగం అంబేద్కర్ మనకు కల్పించారని ఆయన గుర్తు చేశారు ఇంటింటికి సిపిఐ గడపగడపకు సిపిఐ కార్యక్రమం ఏప్రిల్ ఒకటో తేదీ నుండి ఏప్రిల్ పదో తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాల్లో ప్రజలందరూ రాజకీయాలకతీతంగా భాగ్యస్వాములు కావాలని ఫయాజ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు కోడేరు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు తప్పెట కిరణ్ కుమార్ పెంట్లవెల్లి మండల సహాయ కార్యదర్శి నిరంజన్ నాయుడు కొల్లాపూర్ పట్టణ కార్యదర్శి ఎం డి యూసుఫ్ సిపిఐ మండల నాయకులు చందు జె శంకర్ చేపల శేఖర్ ఇటికల కురుమయ్య యాదవ్ రాము జి వెంకటస్వామి కురుమయ్య రాముడు నడిగడ్డ సుధాకర్ శాంతమ్మ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# నెట్‌బాల్‌లో మెరిసిన గురుకుల విద్యార్థులు



**ధన్వాడ ఏప్రిల్ 1( ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం కొండాపూర్ ట్రైబల్ వెల్ఫేర్ గురుకులానికి చెందిన విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రతిభ చాటారు కిషన్ మోహన్ హర్ష వర్ధన్ తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ ఉత్తరప్రదేశ్‌లో మార్చి 29 నుంచి 31 వరకు నిర్వహించిన 4వ జూనియర్ నేషనల్ మిక్స్‌డ్ నెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించారు

వారి కృషి పట్టుదల జట్టు భావనకు ఇది నిదర్శనమని నిర్వాహకులు తెలిపారు ఈ విజయంతో తమ విద్యాసంస్థతో పాటు జిల్లాకు రాష్ట్రానికి గౌరవం తీసుకువచ్చారని పేర్కొన్నారుఈ సందర్భంగా జిల్లా నెట్‌బాల్ సంఘం అధ్యక్షుడు డా ఎస్ రమేష్ కార్యదర్శి డా ఎం రామ్ మోహన్ గౌడ్ సీనియర్ ఉపాధ్యక్షుడు ఎం రాజారం ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, పీఈటీ అంజనేయులు విద్యార్థులను అభినందించారు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు

# జాజాపూర్ ఉన్నత పాఠశాలలో భారతీయ భాషా ఉత్సవ్



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి)**

బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో ఘనంగా భారతీయ భాష ఉత్సవ్ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి మాట్లాడుతూ విభిన్న రాష్ట్రాల భాషలు ఆహారపు అలవాట్లు సంస్కృత సాంప్రదాయాలను పాటించడం ద్వారా జాతీయ సమైక్యత సిద్ధిస్తుందని తెలియజేశారుప్రముఖ కవి సుబ్రహ్మణ్య భారతిజయంతోత్సవాలలో భాగంగ విద్యాశాఖ ఆదేశాల మేరకుజాజాపూర్ ఉన్నత పాఠశాలలో భారతీయ భాష ఉత్సవ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.భాషలెన్ని పలికినా భావ సంపద ఒక్కటే అంటూ విద్యార్థులు పలు వేషధారణలతో పలుభారతీయ భాషలను సంభాషిస్తూఅబ్బురపరిచారు. భారత ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు వివిధ రాష్ట్రాల భాషలు సంస్కృతి సాంప్రదాయాలు ఆహారపు అలవాట్లు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశముఈ కార్యక్రమంలో భాషా పండితులు మంగళ లక్ష్మణ్ వెంకటేష్ మరియు ఉపాధ్యాయ బృందం హెచ్ భాను ప్రకాష్ నరసింహ నర్సింలు రఘురాంరెడ్డి నిర్మల శశిరేఖ శ్రీదేవి శిరీష మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఆర్ఎస్పీ ఫౌండేషన్ సభ్యులు

**చిన్నంబావి, ఏప్రిల్ 1(ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండలంలోని బెక్కెం గ్రామంలో బండారు నాగన్న గారి చిన్న కుమారుడు శ్రీరామచంద్రుడు మరియు సరితల వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ఆర్ఎస్పి ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర బోర్డ్ డైరెక్టర్, బీఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూలు జిల్లా యువ నాయకులు కారంగి బ్రహ్మయ్య గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి జీవితంలో సుఖశాంతులు నెలకొనాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్ఎస్పీ ఫౌండేషన్ రాష్ట్ర బోర్డు సభ్యులు పరిమళ్ళ ప్రకాష్, కేతపాగ మధు, తోలు రామకృష్ణ, రవి, ఎమ్మార్పీఎస్ చిన్నంబావి మండల అధ్యక్షుడు రమేష్ మాదిగ గారు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్‌పై వ్యతిరేక స్వరాలు

**గద్వాల ప్రజా జ్యోతి ఏప్రిల్ 01:**
గద్వాల జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫీస్ నందు బుధవారం మధ్యాహ్నం భోజనం విరామ సమయంలో డెమో స్ట్రేషన్స్ జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బి రంగారావు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నిర్ద్వంద్వంగా వ్యతిరేకిస్తోంది.ఈ లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయుచున్నది.నాలుగు లేబర్ కోడ్‌ల సారాంశాన్ని బట్టి చూస్తే భవిష్యత్తులో స్థిరమైన ఉపాధి ఏ మాత్రం ఉండదని, ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ ద్వారా ఎంతో నైపుణ్యం కలిగిన నిరుద్యోగులను పేపర్ నాప్‌కిన్ మాదిరిగా పరిమిత కాలానికి ఉపయోగించుకొని సమాజంపైకి విసర్జించే ప్రక్రియగా మనకు అర్థమవుతోంది అని బి. రంగారావుగారు తెలియచేశారు ఇప్పటికే కెనరా బ్యాంక్ వంటి ప్రభుత్వ రంగ సంస్థల్లో అప్రెంటిస్ ల పేరుతో తాత్కాలిక ఉద్యోగుల నియామకాలు ఊపందుకున్నాయి.ఈ లేబర్ కోడ్‌ల ఆగమనం తర్వాత అనేక సంఘటిత రంగాల్లో కూడా ఈ రకమైన నియామకాలు పెరిగే అవకాశం ఉంది. తద్వారా సంఘటిత రంగాలన్నీ జవాబుదారీతనం లేకుండా నిర్వీర్యమై పోయే ప్రమాదం కూడా ఉంది కార్మికులు మరియు ఎంప్లాయిస్ అని ఒక విపరీతధోరణితో కొత్తగా నామకరణం చేసి దానికి వేతన పరిమితిని విధించడం వెనుక ఉద్యోగులంతా సంఘటితం కాకుండా ఉండాలనే ప్రతిపాదన స్పష్టంగా కనిపిస్తున్నది. ఇది పూర్తిగా వ్యతిరేకించదగినది చాలా ప్రమాదకరమైనది. కార్మికులకు జన్మహక్కుగా పరిగణించే సమ్మె హక్కును పూర్తిగా కాలరాసి, సమ్మె నోటీసును15 రోజుల నుండి 60 రోజులకు పెంచి సమ్మె నోటీసు ఇచ్చిన తర్వాత కూడా కన్సిలియేటరీ మీటింగులని ఆర్బిట్రేటర్ మీటింగ్‌లోనే పేరుతో కాలయాపన చేస్తూ కార్మికుల హక్కులపై ఏమాత్రం శ్రద్ధ లేకుండా నిర్లక్ష్యం వహించాలనే విధంగా ఈ లేబర్ కోడ్‌లు రూపొందించబడ్డాయి. సాంఘిక భద్రత యాజమాన్యమే కల్పిస్తుందంటూ పేపర్‌పైన ప్రకటిస్తూ దాని రూపకల్పనకు నిర్దిష్టమైన ప్రతిపాదనలేవీ చేయలేదు మహిళలకు మేలు చేసేందుకే అన్ని వేళల వారి సేవలు ఉపయోగించుకుంటామని చెప్పే మాట వినక మహిళల పట్ల నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తున్నది రాత్రింబవళ్లు పనిచేయించుకునే సంస్కృతి కేవలం మహిళలకే కాదు మిగతా అందరికి కూడా నష్టదాయకమైనదే.కానీ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగంచేసే ప్రక్రియలో ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం



ప్రకటించింది. బాల కార్మిక వ్యవస్థ రద్దు చేయాలని ఒకవైపు డిమాండ్ జరుగుతుంటే 14 ఏళ్ల పిల్లలు కూడా కార్మిక సంఘాల్లో సభ్యులుగా చేరవచ్చని కొత్త నిబంధన తీసుకొచ్చారు.అంతే కాకుండా అసంఘటిత రంగ కార్మిక సంఘాలకు నాయకత్వం వహించేవారిలో కనీసం 50% ఆ సంస్థలో పనిచేస్తున్నవారై ఉండాలని నిబంధన ద్వారా తమ వాదనను వినిపించలేని వారి అసహాయతను హేళన చేస్తున్నట్లే.అన్నిటికన్నా ప్రమాదకరమైనది 100 మంది కన్నా ఎక్కువ వర్కర్స్ ఉన్న చోట వర్కర్స్ కమిటీ అని ఏర్పాటు చేస్తారట మరియు 20 మంది కన్నా ఎక్కువ వర్కర్లు ఉన్న చోట గ్రీవెన్స్ రెడ్రెసల్ కమిటీ ఏర్పాటు చేస్తారట అయితే ఈ రెండింటికీ ఛైర్మన్‌గా మాత్రం యాజమాన్యం తరపు నుండే వ్యవహరిస్తారట. దీన్నిబట్టి లేబర్ కోడ్‌ల ద్వారా ముందుకొచ్చిన సంస్కరణలు ఎవరి ప్రయోజనాలకు పెద్దపీట వేస్తున్నాయో స్పష్టంగా అర్థం అవుతలేదు! అందుచేత 100 సంవత్సరాలు అనేక మంది త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను పూర్తిగా రద్దుచేసి కేవలం కార్పొరేట్లకు ఉపయోగపడే విధంగా ముందుకు తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ నిర్ద్వంధంగా ఖండిస్తుంది వ్యతిరేకిస్తుంది వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని బి.రంగారావు తెలిపారు.ఏప్రిల్ 1ను బ్లాక్ డే ను పాటిద్దాం.ఈ కార్యక్రమంలో నర్సింగ్, పద్మావతి,ఉదయ్ కుమార్,రాఘవేంద్ర, మల్లికార్జున్,శివశంకర్, అనిల్,కృష్ణ చైతన్య,రంగయ్య, సూరజ్,సుదర్శన్ శెట్టి, శైలేష్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైకిల్ పంపిణీ బాలాజీ గోల్డ్ అండ్ సిల్వర్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి లైన్ సాకేత్ బట్టడ్



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 01( ప్రజా జ్యోతి)**
బుధవారం రోజు బాలాజీ గోల్డ్ మరియు సిల్వర్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు లైన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట వారి సౌజన్యంతో దూర ప్రాంతాల నుండి పాఠశాల వచ్చే బీద విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలాజీ గోల్డ్ మరియు సిల్వర్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండిసాకేత్ బట్టడ్ మరియు ఫాస్ట్ గవర్నర్ లైన్ హరి నారాయణ బట్టడ్ మాట్లాడుతూ విద్యార్థులు చాలా చక్కగా చదువుకొని విద్యార్థులు ఉన్నత స్థానంలో చేరుకోవాలని గ్రామానికి పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బీదవారికి అన్ని విధాలుగా సహాయం చేస్తామని తెలియజేశారు ఈ పంపిణీలో వివిధ పాఠశాలల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ కు 10సైకిళ్లు
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరగిద్దకు 10 సైకిళ్లు
ప్రభుత్వ గ్రౌండ్ ఉన్నత పాఠశాలక నారాయణపేటకు 10 సైకిళ్లు
ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నారాయణపేటకు 10 సైకిలు పంపిణీ చేయడం జరిగింది
ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లైన్ సరిత బట్టడ్ సెక్రెటరీ సాయినాథ్ మరియు లైన్ సభ్యులు జనార్దన్ రెడ్డి సాయినాథ్ సురేందర్ కృష్ణమూర్తి బాలాజీ రవి తదితరులు పాల్గొన్నారు
ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరగిద్ద ప్రధానోపాధ్యాయులు సురేష్ మరియు తిప్పన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ ఉపాధ్యాయులు భాను ప్రకాష్ లక్ష్మణ్ మరియు విద్యార్థి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేయాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**గద్వాల ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేసేందుకు సంబంధిత అధికారులు,సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు.ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ కు ఎంపికైన గట్టు మండలంలో అంగన్వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించడంలో శిక్షణ ఫౌండేషన్ సహకారం అందిస్తుండడంతో బుధవారం గద్వాల వజ్ర బంకిట్ హాల్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.గట్టు బ్లాక్ లో ఉన్న ప్రతి అంగన్వాడి కేంద్రం నిర్వాహకులు బాధ్యతతో పనిచేస్తున్నారని,సంపూర్ణత అభియాన్ 2.0 లో.వంద శాతం లక్ష్యాలను సాధించాలన్నారు.అంగన్వాడి కేంద్రాల్లోని చిన్నారులు, గర్భిణీలు,బాలింతలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలన్నారు.అంగన్వాడి కేంద్రాల నిర్వాహకులు పిల్లల మానసిక పరిస్థితిని అర్థం చేసుకుంటూ వారి బాగోగులను చూసుకోవడం ఎంతో ఓపికతో కూడుకున్న పనిగా పేర్కొన్నారు.ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ విద్యను కూడా బోధించేలా చర్యలు తీసుకోవడంతో చిన్నారుల ప్రాథమిక విద్యకు ఆక్కడే నాంది పడుతుందన్నారు.బడిబాట మాదిరే అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య పెరిగేందుకు వేసవి సెలవుల్లో ప్రత్యేక కార్యాచరణతో పిల్లల తల్లిదండ్రులకు అవగాహన



పెంపొందించాలన్నారు.అనంతరం శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన పలువురు అంగన్వాడీ కార్యకర్తలకు బహుమతులు, ధ్రువపత్రాలను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.అలాగే గట్టు మండలానికి చెందిన నలుగురు విద్యార్థులకు కలెక్టర్ శిక్షణ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో లాప్ టాప్స్ అందించారు.ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ సునంద,ఎంపీడీవో చెన్నయ్య,సిడిపిఓ హేమలత,శిక్షణ ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ కాశీనాథ్,తదితరులు పాల్గొన్నారు.



# యువత బెట్టింగ్ ఊబిలో పడొద్దు బతుకును చిద్రం చేసుకోవద్దు

## శాంతినగర్ ఎస్.ఐ.నాగ శేఖర్ రెడ్డి

**వడ్డేపల్లి మండలం (ప్రజాజ్యోతి) :ఏప్రిల్ 01:**
అలంపూర్ నియోజకవర్గంవడ్డేపల్లి మున్సిపాలిటీ మండలంలోని యువత బెట్టింగ్ ఊబిలో పడొద్దు. బతుకును చిద్రం చేసుకోవద్దని శాంతినగర్ ఎస్ .ఐ. నాగ శేఖర్ రెడ్డి యువతనుహెచ్చరించారు ఐ.పీ.ఎల్. మొదలవుతున్న తరుణంలో క్రికెట్‌ను కేవలం క్రీడగా ఆస్వాదించాలని బెట్టింగ్ ఊబిలో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నారు.
వందలాది యాప్‌లను ప్రభుత్వం నిషేధించినప్పటికీ ఇప్పుడు తెలిగ్రామ్ వాట్సాప్ ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికగా ఈ దందా కొత్త రూపం దాల్చింది.ప్రమాదకరమైన యాప్‌లను ప్రమోట్ చేసే సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ పై చర్యలుతీసుకొంటాం ఆన్‌లైన్ లోమాత్రమే రహస్య ప్రాంతాల్లో సాగేబెట్టింగ్‌పై మా టీము ప్రత్యేక నిఘా ఉందని ఎస్ఐ నాగశేఖర్ రెడ్డి హెచ్చరించారు.బెట్టింగ్ వల్ల అప్పులపాలై కుటుంబాలు రోడున పడే పరిస్థితితెచ్చుకోవద్దు మీ చుట్టుపక్క ప్రాంతాలలో ఎవరైనాబెట్టింగ్‌కుపాల్పడుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 సమాచారం ఇవ్వగలరని కోరారు.ఈ సందర్భంగా శాంతినగర్ ఎస్ఐ నాగ శేఖర్ రెడ్డి యువతకు కీలక సూచనలు చేశారు బెట్టింగ్ ఊబిలో పడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని బెట్టింగ్ వల్ల అప్పులు పెరిగి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు
బెట్టింగ్ జోలికి వెళ్లకుండా క్రికెట్ ను కేవలం క్రీడగా మాత్రమే ఆస్వాదించాలని యువతకు హెచ్చరించారు.



## ధన్వాడలో విద్యార్థులు నిరుద్యోగులకు అవగాహన కార్యక్రమం

**ధన్వాడ ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి)**
నారాయణ పేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో విద్యార్థులు మరియు నిరుద్యోగ యువత కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు ఈ కార్యక్రమంలో 7 8 9 తరగతుల విద్యార్థులతో పాటు ఇంటర్ డిగ్రీ పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న నిరుద్యోగులు పాల్గొనవచ్చుఈ సందర్భంగా ఉన్నత విద్యావకాశాలు వ్యక్తిత్వ వికాసం ప్రభుత్వ ఉద్యోగాల సాధనకు అవసరమైన ప్రిపరేషన్ విధానం సిలబస్ వంటి అంశాలపై నిపుణులు మార్గదర్శనం చేయనున్నారు నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ కొయ్యడ ప్రణయ్ కుమార్ (ఐఏఎస్) ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల సందేహాలకు సమాధానాలు ఇవ్వనున్నారు
ఈ అవకాశాన్ని విద్యార్థులు యువత సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు మరిన్ని వివరాలకు 9177789737 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. ఉపాధ్యాయులు యువజన సంఘాల నాయకులు సమాజ ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొని యువత భవిష్యత్తు నిర్మాణానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు



# వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

-నిందితుల అరెస్ట్

– ప్రధాన నిర్వాహకుడు పరారీలో..

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 1 ( ప్రజా జ్యోతి బ్యూరో ):** మహబూబ్‌నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధ వారం వ్యభిచార గృహంపై పోలీసులు ఆకస్మికంగా దాడి చేసి నిందితులను అరెస్ట్ చేశారు. ప్రధాన నిర్వాహకుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం, నమ్మదగ్గ సమాచారం మేరకు టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజుద్దీన్ తన సిబ్బందితో కలిసి శ్రీ సాయి బాలాజీ టవర్స్‌లోని ఫ్లాట్ నం. 309 వద్ద వ్యభిచార కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తించి దాడి నిర్వహించారు. ఈ దాడిలో నిర్వాహకుడు సంతోష్ రెడ్డి పరారీలో ఉండగా, అతనికి సహాయకుడిగా ఉన్న అజయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే అక్కడ ఉన్న మరికొంతమంది విటులను గుర్తించి అరెస్ట్ చేశారు. సంఘటన స్థలంలో ఉన్న మహిళలను రక్షించి, వారికి అవసరమైన సహాయం అందించారు. పోలీసులు ఒక మొబైల్ ఫోన్‌తో పాటు ఇతర సంబంధిత వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై క్రైమ్ నం. 87/2026 కింద ఐ టి పి ఎ చట్టంలోని సెక్షన్లు 3, 4, 5, 7 ప్రకారం కేసు నమోదు చేసి, నిందితులపై చట్టపరమైన చర్యలు కొనసాగిస్తున్నారు.




ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై పోలీసులు నిరంతరం కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద కార్యకలాపాలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ దాడిలో సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భాస్కర్, హెడ్ కానిస్టేబుల్ రఘునాథ్ రెడ్డి, కానిస్టేబుళ్లు కలీమ్, శ్రీను, శివా రెడ్డి, మహిళా కానిస్టేబుళ్లు పద్మ, శిల్ప, శైలజ పాల్గొన్నారు. ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించిన టూ టౌన్ పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ జానకి అభినందించారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణా రావు సర్పంచ్ ఆదిరాల యాదన్న గౌడ్



**కొల్లాపూర్ ఏప్రిల్ ఒకటి ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామంలో బుధవారం రోజు ఇందిరమ్మ ఇంటి నిర్మాణ కార్యక్రమాన్ని పూజ చేసి ప్రారంభించిన రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు. సింగోటం గ్రామ బీఆర్ఎస్ సర్పంచ్ ఆదిరాల యాదన్న గౌడ్, మంత్రి గారిని గ్రామ సచివాలయానికి ఆహ్వానించి గ్రామంలో ఉన్న సమస్యలు తెలిపి,కావాల్సిన నిధులు మంజూరు చేయాలని కోరారు.కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ సాయికృష్ణ గౌడ్,వార్డ్ మెంబర్లు మండ్ల కృష్ణయ్య,శ్రీకాంత్,కేశవులు,రాజు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి శోభాయాత్రలు ప్రశాంతంగా జరగాలి

నిర్వాహకులకు డీఎస్పీ వెంకటేశ్వర్లు సూచనలు

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 1 ( ప్రజా జ్యోతి బ్యూరో ):** హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే శోభాయాత్రలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని డీఎస్పీ వెంకటేశ్వర్లు నిర్వాహకులకు సూచించారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు బుధవారం మహబూబ్‌నగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, పోలీసులు నిర్దేశించిన రూట్లలోనే శోభాయాత్రలు నిర్వహించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలని కోరారు. అలాగే శోభాయాత్రల్లో డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగాన్ని అనుమతించబోమని స్పష్టం చేశారు. యువత బాధ్యతగా వ్యవహరిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శోభాయాత్రలు సజావుగా సాగేందుకు పోలీసులు అన్ని విధాల సహకరిస్తారని, ప్రజలు కూడా




పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజుద్దీన్, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గాంధీ, ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ధన్వాడ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో ఘనంగా స్పోర్ట్స్ వార్షికోత్సవ వేడుకలు





**ధన్వాడ ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)**

నారాయణ పేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలోని గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో స్పోర్ట్స్ మరియు వార్షికోత్సవ (అన్యువల్ డే) వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి కాలేజీ ప్రిన్సిపాల్ డా మెర్సీ వసంత ఇంగ్లీష్ విభాగానికి చెందిన భాస్కర్ రెడ్డి విశ్వనాథ్ మరియు ఇతర అధ్యాపక బృందం హాజరయ్యారు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారుఈ సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి విద్యార్థుల నృత్యాలు పాటలు సభలో ఉన్న వారిని అలరించాయిప్రిన్సిపాల్ డా మెర్సీ వసంత మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు కీలకమని పేర్కొన్నారు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది

# హనుమాన్ జయంతి వేడుకలకు పోలీసుల కట్టుదిట్టమైన ఏర్పాట్లు

– డీజేలకు నో, రూమర్లకు చెక్ – ప్రజల సహకారం కోరిన జిల్లా ఎస్పీ

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 01 ( ప్రజా జ్యోతి బ్యూరో ) హనుమాన్ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న వేడుకలు, శోభాయాత్రలు ప్రశాంతంగా సాగేందుకు జిల్లా పోలీసులు పూర్తి స్థాయిలో సిద్ధమయ్యారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

శోభాయాత్రలు పోలీసుల సూచించిన మార్గాల్లోనే నిర్వహించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలని సూచించారు. వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు.

శోభాయాత్రల్లో డీజే సౌండ్ సిస్టమ్స్ వినియోగానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. పెద్ద శబ్దాలతో ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా చూడాలని, ఇతర మతాల మనోభావాలను దెబ్బతీసే పాటలు, నినాదాలు, ప్రసంగాలు చేయరాదని హెచ్చరించారు. ర్యాలీలో పాల్గొనే వారు శాంతియుతంగా, సహనంతో ప్రవర్తించాలని సూచించారు.

యాత్రలు సజావుగా సాగేందుకు పోలీసులు అన్ని విధాల సహకరిస్తారని, ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ముఖ్యంగా అంబులెన్స్ వంటి అత్యవసర సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిర్వాహకులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

సామాజిక మాధ్యమాల్లో వచ్చే రూమర్లను నమ్మవద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే "డయల్ 100" లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. జిల్లాలో హనుమాన్ జయంతి వేడుకలు మతసామరస్యానికి ప్రతీకగా నిలవాలని, ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ పోలీసులకు సహకరించాలని ఎస్పీ జానకి పిలుపునిచ్చారు.




## హోంగార్డు అనుమానాస్పద మృతి



**కొల్లాపూర్ ఏప్రిల్ ఒకటి ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మండలం నార్లాపూర్ చెంచు గూడెం గ్రామానికి చెందిన తిరుగుడు భయన్న (45) మృతి.అచ్చంపేటలో ఆత్మహత్యకు పాల్పడ్డాడని సమాచారం,కోడేరు పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న భయన్న.సలేశ్వరం జాతర బందోబస్తు విధులకు వెళ్లిన సందర్భంగా ఘటన,మృతదేహాన్ని అచ్చంపేట నుంచి నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రి మార్చురీకి తరలింపు.ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాని స్థితి,ఘటనపై పోలీసులు విచారణ ప్రారంభం

మృతుడికి భార్య, ఇద్దరు వివాహిత కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

# షీ టీమ్స్ నిఘా కట్టుదిట్టం

**- మహిళలు, బాలికలకు భద్రతపై పోలీసుల భరోసా**
**- రద్దీ ప్రదేశాల్లో నిరంతర పర్యవేక్షణ... ఫిర్యాదులకు వెంటనే స్పందన**




మహబూబ్‌నగర్, ఏప్రిల్ 01 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లాలో మహిళలు, బాలికలు, విద్యార్థినుల భద్రతకు షీ టీమ్స్ బృందాలు కట్టుదిట్టంగా పనిచేస్తున్నాయని జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు. విద్యాసంస్థలు, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు మరియు ఇతర రద్దీ ప్రదేశాల్లో షీ టీమ్స్ నిరంతరం నిఘా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.
మహిళలు లేదా బాలికలు వేధింపులకు గురైన సందర్భాల్లో వెంటనే జిల్లా షీ టీమ్ నెంబర్ 8712659365 లేదా డయల్ 100 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అందిన ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్చ్ నెలలో షీ టీమ్స్ చేపట్టిన చర్యల్లో భాగంగా మొత్తం 15 ఫిర్యాదులు అందగా, అందులో 5 కేసుల్లో కౌన్సిలింగ్, 10 కేసుల్లో రెడ్ హ్యాండెడ్‌గా నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా 22 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు 75 హాట్‌స్పాట్లను సందర్శించినట్లు వివరించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీ సంస్థల్లో షీ టీమ్స్ సిబ్బంది ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, పోక్సో చట్టం, మానవ అక్రమ రవాణా వంటి అంశాలపై నిరంతరం అవగాహన కల్పిస్తున్నారని ఎస్పీ తెలిపారు.మహిళలు, బాలికల రక్షణ కోసం రాష్ట్రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షీ టీమ్స్ విశేష గుర్తింపు పొందినట్లు పేర్కొన్నారు. ఎవరైనా వేధింపులకు గురైతే భయపడకుండా ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100 కు కాల్ చేసి పోలీస్ సహాయం పొందాలని సూచించారు. రోడ్డుపై వెంబడించడం, అవహేళన చేయడం వంటి ఘటనలు జరిగినా వెంటనే సమాచారం అందించాలని హెచ్చరించారు. షీ టీమ్స్ సిబ్బంది సివిల్ డ్రస్‌లో విద్యాసంస్థలు, రద్దీ ప్రాంతాల్లో నిత్యం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని, విద్యార్థినులు తమ సమస్యలను ధైర్యంగా తెలియజేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఇన్‌చార్జ్ షీ టీమ్స్ ఇన్‌స్పెక్టర్ పి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో బృందాలు సమర్థంగా సేవలు అందిస్తున్నాయి.

## తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను సందర్శించిన...రాష్ట్ర విద్య కమిషన్ చేర్మెన్.



వంగూరు ఏప్రిల్ 1
మండల కేంద్రంలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను సందర్శించిన రాష్ట్ర విద్య కమిషన్ చేర్మెన్ ఆకునూరి మురళి.స్కూల్ నిర్మాణం లో ఉన్న పనులను పరిశీలించ్చారు. అనంతరం విద్య కమిటీ సభ్యులతో సమావేశం అయ్యారు. ఆకునూరి మురళి మాట్లాడుతు వచ్చే విద్య సంవత్సరము ప్రారంభం నాటికే యుద్ద ప్రతీక పైన పనులు పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని విద్య కమిటీకి సూచించారు. అవసరం అయితే పాత బిల్డింగ్ లకు వెంటి లేషన్ వచ్చే విధంగా విశాలమైన విండోస్ ఏర్పాటు చెయ్యాలి అని అన్నారు.ప్రి ప్రేమరి విద్యార్థుల కొరకు టీచర్స్ ను నియమించుకోని ట్రెనింగ్ ఇవ్వాలని చేర్మెన్ సూచించారు.ఈ కార్యక్రమం లోరాష్ట్ర విద్య కమిషన్ సభ్యులు పద్మజ ఉపాధ్యాయులు విద్యాకమిటి సభ్యులు తదితరులు ఉల్గొన్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ కోళ్ల శివ

**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 1**
ఈనెల 5న బాబు జగ్జీవన్ రామ్ జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాలకు మున్సిపాలిటీ నుండి సహాయ సహకారాలు అందించాలని మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ కోళ్ల శివ అన్నారు బుధవారం మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర, కమిషనర్ నాగిరెడ్డికి వినతిపత్రం సమర్పించారు పట్టణంలో జరిగే మహనీయుల జయంతులకు వారి విగ్రహాల దగ్గర అలంకరణ చేయాలని, ఇతర సహకారాలు అందించాలని కోరారు మహనీయుల విగ్రహాల దగ్గర ఎలాంటి రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు ఎప్పుడు పెట్టవద్దని ఈ సందర్భంగా వారిని కోరారు మహనీయుల విగ్రహాలకు రక్షణ కల్పించాలని కోరారు వారిని కలిసిన వారిలో గూట విజయ్ అంతటి కాశన్న శ్రీనివాస్ నిరంజన్ అశోక్ లు ఉన్నారు



# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

**-- తోటి మిత్రుడి కుటుంబానికి గ్రామస్తుల ఆర్థిక సాయం**
**- శేఖర్ కుటుంబానికి రూ.25 వేల సహాయం అందజేసిన స్నేహితులు**



**మహమ్మదాబాద్, ఏప్రిల్ 01 ( ప్రజా జ్యోతి )**
మహమ్మదాబాద్ మండల కేంద్రానికి చెందిన కమ్మరి శేఖర్ (38), వృత్తిరీత్యా ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగించేవాడు. గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గత నెల 28న మృతి చెందడంతో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.
శేఖర్ మృతి వార్త తెలిసిన వెంటనే గ్రామస్తులు, తోటి మిత్రులు స్పందించారు. విశ్వహిందూ పరిషత్‌కు చెందిన వేణు గౌడ్, శేఖర్, రాములు, కృష్ణ, దశరథ్ తదితరులు కలిసి మృతుడి కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించారు. ఇతర మిత్రులతో చర్చించి అందరూ కలిసి రూ.25,000 ఆర్థిక సాయం అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. మృతుడికి ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబానికి ఈ సహాయం ఎంతో ఉపశమనం కలిగించిందని గ్రామస్తులు పేర్కొన్నారు. శేఖర్ మిత్రులు చూపిన సహృదయానికి గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి ఆలస్యం... పేదల ఆవేదన

చిన్నంబావి, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)

చిన్నంబావి మండలంలోని 17 గ్రామ పంచాయతీల పేద ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలులో తీవ్ర ఆలస్యం చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది.నెలలుగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు ఇప్పటికీ చెక్కులు అందకపోవడంతో వారు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారు.తహశీల్దార్ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే సంతకాల కోసం లబ్ధిదారులనే తిరగబెట్టడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది. ఎన్నిసార్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం చుట్టూ తిరిగినా సంతకాలు లేకపోవడంతో పేద కుటుంబాలు తీవ్ర నిరాశకు గురవుతున్నారు.ఈ సందర్భంగా మండల కేంద్రానికి విచ్చేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు కు బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి, లబ్ధిదారులకు చెక్కులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.లేకపోతే ప్రజల తరఫున ఉద్యమం చేపట్టేందుకు వెనుకాడబోమని బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జి మునిస్వామి హెచ్చరించారు.
25




## అయ్యప్ప నామసంకీర్తనలతో మార్మోగిన కాంతిమల శిఖరం

**- భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ**

మహమ్మదాబాద్, ఏప్రిల్ 01 ( ప్రజా జ్యోతి ) మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని అయ్యప్ప గుట్ట (కాంతిమల శిఖరం)పై అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండితుడు విన్నేష్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి మహాభిషేకం, పడి పూజలను విధివిధానాలతో నిర్వహించారు. అనంతరం సింగర్ హనుమంత్ రెడ్డి భజన బృందం ఆలపించిన అయ్యప్ప నామసంకీర్తనలతో కాంతిమల శిఖరం మారుమోగింది.పూజా కార్యక్రమాల అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు ప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో రాజు గురుస్వామి, చెన్నయ్య గురుస్వామి, నాగరాజు గురుస్వామి, గోపాల్ గురుస్వామి తదితరులు, పలువురు అయ్యప్ప భక్తులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.
29

